**Survey and surveillance of thrips infested chilli fields of Telangana and Andhra Pradesh during January 3-7, 2023**

The recent outbreak of thrips, *Thrips parvispinus* (Kudo) in chilli fields of Telangana and Andhra Pradesh during 2021 has alerted the farmers and other stakeholders at large. It is a cosmopolitan species of quarantine importance and has been reported from Thailand to Australia. The last two decades witnessed a drastic extension in the geographic distribution of *T. parvispinus* and it is now known to occur in France, Greece, Hawaii, Mauritius, Reunion, Spain, Tanzania and Netherlands, besides India. It is a polyphagous pest and causes appreciable damage to different crops. In addition, it inflicts injury to ornamentals viz. *Anthurium*, *Chrysanthemum*, *Dahlia*, *Dipladenia*, *Gardenia* and *Ficus*. In India, this species was first reported on Papaya at Bengaluru, Karnataka during 2015 and since October 2021, this has become a serious pest in chilli causing havoc in the fields.

A team has been formed at the Institute level by Dr. S. N. Sushil, Director, ICAR-NBAIR to survey, assess and take up the management practices (biological control) of thrips in chilli growing areas. To this effect, an extensive survey was carried out in thrips infested chilli fields of Telangana and Andhra Pradesh from 03–07 January 2023 to assess the incidence and damage of the thrips in the fields. On request of Director of Horticulture, Government of Telangana and team lead of Dr. Venugopal, Deputy Director of Horticulture, Hyderabad, NBAIR scientists, Dr. Kolla Sreedevi, Dr. A. Kandan and Dr. R. R. Rachana with a joint team comprising IIHR scientists, Drs Sridhar V. and Venkataravanappa V; CIPMC, Hyderabad Scientists, Mr Krishna Reddy, Mrs. Suneetha R., Mrs. Neela Rani M.; State Agricultural and Horticultural University Scientists, Dr Anitha, Mr. Bhaskar, Dr. Malathi has surveyed different chilli growing areas of Jogulamba Gadwal, Nagarkurnool, Warangal, Jayashankar Bhupalpalli, Mulugu, Mahabubabad, Khammam districts in Telangana and subsequently surveyed NTR, Guntur, Gurjala, Palnadu districts in Andhra Pradesh with ANGRAU and Dr. Y S R Horticultural University Scientists, Drs Visalakshi and Sireesha. The survey team also consisted of respective district Horticultural Officers and representatives from State Horticulture and Agriculture Departments. The team visited thrips infested farmer's fields of both the states and collected the thrips samples for identification and assessed the damage incidence and situation. inspected the situation. The chilli fields were infested with thrips @4-50 per flower depending upon the variety and district and the species associated was identified as *T. parvispinus*. In the surveyed fields, each flower carried a thrips load of 4-45 with a damage per cent ranging from 20-80%. The team opined that though the thrips load was observed in the fields, severity of damage caused is reduced as compared to the previous year's scenario. A few varieties were found to be relatively tolerant to the thrips damage. Also early sown crop escaped from thrips infestation to some extent and late sown fields suffered tremendous yield loss. Along with thrips incidence, virus infection

transmitted by whitefly and aphids, fungal wilt diseases were also noticed in the visited fields. Three farmer-scientists interaction sessions were organized to create awareness on appropriate management practices and bio-control based thrips management practices were recommended. Three method demonstrations using four microbial formulations of ICAR-NBAIR viz. *Beauveria bassiana* and *Metarhizium anisopliae* @ 5 g or ml/L and *Pseudomonas fluorescence* and *Bacillus albus* @ 10g/L were organized. Farmers were advised to install blue/white sticky traps @ 25/acre. The team visited farmer's field where ICAR-NBAIR's microbial formulations were applied for the management of *T. parvispinus* and found excellent control of the pest and improvement in the fruit set.















# నల్లి పురుగు చేత పీడింపబడుతున్న

# మిర్చి తోటలను పరిశీలించిన శాస్త్రవేత్తలు



**టైమ్స్ ఆఫ్ వార్త – మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి**

మహబూబాబాద్ జిల్లా కురవి మండలంలోని నేరడ గ్రామం బాల్య తండాలో ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ శాఖ వారి ఆధ్వర్యంలో గురువారం నల్లి పురుగు చేత పీడింపబడుతున్న మిర్చి తోటలను గమనించడం జరిగింది. ఇందులో భాగంగా హైదరాబాద్ నుంచి బెంగళూరు నుండి శాస్త్రవేత్తలు పాల్గొనడం జరిగింది.

ఈ కార్యక్రమా నికి ఐఐహెచ్ఆర్ బెంగళూరు నుండి రవణప్ప,అలాగే ఎంబీఏఐఆర్ బెంగళూరు నుండి రచన ఎంబీఏఐఆర్ బెంగళూరు నుండి మిధున్ హైదరాబాదు నుంచి డిడిహెచ్ వేణుగోపాల్ రెడ్డి ఉద్యాన అధికారి మహేష్, కెవికె మల్యాల మాలతి, హెచ్ఆర్ఎస్ మల్యాల భాస్కర్ పాల్గొన్నారు. అలాగే జిల్లా ఉద్యాన పట్టు పరిశ్రమ శాఖ అధికారి కే.సూర్యనారాయణ జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శత్రు నాయక్, కురవి ఏవో మంజూఖాన్,మరిపెడ వీరాసింగ్, శోభన్ బాబు,డోర్నకల్ డివిజన్ అనిత శ్రీ,50 మంది రైతులు పాల్గొనడం జరిగింది. ముఖ్యంగా ఈ కార్యక్రమంలో శ్రీదేవి సైంటిస్ట్ మిర్చి పూతలో వస్తున్న నల్లి నివారణ చర్యల గురించి వివరించారు.వీటి నివారణ చర్యల్లో భాగంగా బేఏరియా, లేకానీసిలియన్, బ్యాసిల్లస్, సూడోమోనాస్ లాంటి జీవ శిలీంద్రాలు వాడటం వల్ల చాలా వరకు వీటి ఉద్రిక్తితి తగ్గుతుందని గమనించినట్లు శాస్త్రవేత్తలు తెలిపారు. ఇందులో భాగంగానే ఈ నాలుగు శిలీంద్రాలను బ్యాక్టీరియాలను పిచికారీ చేసి టెస్ట్ చేయడం కూడా జరిగింది.

టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
Friday Page 8 06 Jan 2023 https://epaper.timesofvartha.com/clip/300

**Times of vartha news paper at mahabubabad dist. Telangana**

మన తెలంగాణ

# తెగుళ్ల నివారణకు సస్యరక్షణ చర్యలు చేపట్టండి

- రైతులు పంట మార్పిడి పద్ధతిని పాటించాలి
- మరిపెడలో జాతీయ శాస్త్రవేత్తల బృందం పర్యటన
- క్షేత్ర పదర్శనలో రైతులకు శాస్త్రవేత్తలు పలు సూచనలు, సలహాలు



**మన తెలంగాణ/మరిపెడ :** మిర్చి పంటకు సోకిన తేగుళ్ల నివారణకు సస్యరక్షణ చర్యలు చేపట్టాలని ఎన్‌బిఏఐఆర్ బెంగుళూరు ప్రిన్సిపల్ శాస్త్రవేత్త డాక్టర్ కె.శ్రీదేవి, ఐఐహెచ్ఆర్ బెంగుళూరు శాస్త్రవేత్త డాక్టర్ శ్రీధర్ రైతులకు సూచించారు. గురువారం మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం బీచ్‌రాజుపల్లి గ్రామ పంచాయితీ పరిధిలోని జరుపుల తండాలో ఉద్యాన, పట్టు పరిశ్రమ శాఖ వారి ఆధ్వర్యంలో శాస్త్రవేత్తల బందం పర్యటించారు. ఇటివల మిరప తోటలకు వచ్చిన తామర పురుగు, నల్లి తదితర సమస్యను రైతులు శాస్త్రవేత్తలకు తెలియజేశారు. ముందుగా రైతులు తోటలకు పిచికారి చేసిన పురుగు మందు డబ్బాలను పరిశీలించి, మిరప తోటకు రైతులు వాడిన మందుల వివరాలను శాస్త్రవేత్తలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం మిరప తోటలను పరిశీలించిన శాస్త్రవేత్తలు రైతులకు పలు సలహాలు, సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా పురుగు మందులు మోతాదుకు మించి తోటల్లో పిచికారి చేయటం ద్వారా సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని తెలిపారు. మిర్చి సాగు చేసే రైతులు దుక్కి నుంచే ఎరువులు పక్కాగా చల్లాలని, అందులో మెటరిజియం ఒక హెక్టార్‌కి రెండున్నర టన్నులు వేయాలన్నారు. సూడోమోనాస్ క్లోరిసెన్స్‌తో కలిపి విత్తన శుద్ధి కోసం బ్యాక్టీరియల్ శీలింధ్ర నాశకాలను విధిగా వాడాలని సూచించారు. గుర్తింపు పొందిన క్రిమి సంహారక మందులను వాడుతూ, మిర్చి పంట చుట్టు కంచ పంటగా ఎత్తుగా పెరిగే జోన్న, మొక్కజొన్నతో పాటు ఎర పంటలుగా బంతి, ఆవాలు, అలసంద పెంచాలన్నారు. జీవ నియంత్రణ పద్ధతిలో భాగంగా వేప సంబంధిత పదార్థాలు వేప గింజల కషాయం, వేప పిండి, వేప నూనే, గానుగ నూనెను పిచికారి చేసి, నీలి, పసుపు పచ్చ జిగురు అట్టాలను తోటలో పెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో బెంగుళూరు శాస్త్రవేత్తలు రవణప్ప, మిధున్, హైదరాబాద్ శాస్త్రవేత్త డిడిహెచ్ వేణుగోపాల్ రెడ్డి, ఉద్యాన అధికారి మహేష్, కెవికె మల్యాల మాలతి, హెచ్ఆర్ఎస్ మల్యాల భాస్కర్, జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమ శాఖ జిల్లా అధికారి సూర్యనారాయణ, ఏడిఏ శోభన్‌బాబు, ఏవో భూక్య వీరాసింగ్, డోర్నకల్ డివిజన్ అధికారి అనిత శ్రీ, స్థానిక సర్పంచ్ నాతి కృష్ణ, రైతులు తదితరులు పాల్గొన్నారు.

Date: 06/01/2023, Edition: Khammam Main, Page: 5
Source : https://epaper.manatelangana.news/

**Manatelangana news paper at mahabubabad dist. Maripeda mandal, Telangana**

వార్త

# మిర్చిపంటలో సమగ్ర సస్రక్షణ పద్ధతులు అవలంభించాలి

-జాతీయ స్థాయిలో నమోదు కాబడిన పురుగు మందులు మాత్రమే పిచికారి చేయాలి

-సందర్శించిన శాస్త్రవేత్తల బృందం



రేగొండ, జనవరి 4, ప్రభాతవార్త

రేగొండ మండలకేంద్రంలోని రంగయపల్లి గ్రామంలో మిరపలో ఆశిస్తున్న తామర పురుగు ఉధృతిపైన బుధవారం జాతీయ శాస్త్రవేత్తల బృందం క్షేత్రస్థాయి సందర్శన చేపట్టారు. డాక్టర్ వి.శ్రీధన్ ప్రిన్సిపాల్ శాస్త్రవేత్త కీటక విభాగం ఐఐహెచ్ఆర్ బెంగుళూరు మాట్లాడారు. క్షేత్రస్థాయి సందర్శనలో డాక్టర్ వి.వెంకట రమణప్ప, సీనీయర్ శాస్త్రవేత్త ఫెథాలజీ విభాగం, ఐఐఎస్ఆన్ బెంగళూర్ డాక్టర్ ప్రిన్సిపల్ శాస్త్రవేత్త సునీత, రవిశంకర్, కే.వేణుగోపాల్, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి సంజీవరావు, వరంగల్ జిల్లా ఉద్యానవన శాఖ అధికారి శ్రీనివాస్, రమేష్, మహేష్, ఎంపిపి పున్నం లక్ష్మి-రవి, సర్పంచ్ దగ్గు సంధ్యారాణి-వెంకన్న, రంగయ్యపల్లి రైతులు గంధం శ్రీనివాస్, పోల్లురి సంపత్ రావు, మిరపసాగు చేసే రైతులు పాల్గొన్నారు.

Date: 05/01/2023, Edition: warangal(warangal Dist), Page: 12
Source : https://epaper.vaartha.com/

**Vaar tha news paper Regonda madal, Telangana**

**సాక్షి**

# మిర్చిపై 'నల్ల తామర' పంజా!

- ఈసారీ మిరప పంటను ఆశించిన పురుగు
- రాష్ట్రంలో 2.4 లక్షల ఎకరాల్లో సాగు
- ఇప్పటికే 90 వేల ఎకరాలకు విస్తరించిన నల్లతామర పేను
- రంగంలోకి సీఐపీఎంసీ, ఎన్‌బీఏఐఆర్ శాస్త్రవేత్తలు
- ఆరు జిల్లాల్లో పర్యటన.. రైతులకు సూచనలు
- పంట దక్కకపోతే తాము అప్పులపాలేనం



పంట నష్టంపై రైతులతో మాట్లాడుతున్న శాస్త్రవేత్తలు

**సాక్షి, మహబూబాబాద్:** గత ఏడాది మిర్చి రైతులను గగ్గోలు పెట్టించిన నల్లతామర పురుగు మళ్లీ పంజా విసురుతోంది. మెల్లగా 40శాతం పంటకు వ్యాపించిన పురుగు.. మిర్చి పంటను నిలువునా నాశనం చేస్తోంది. ఎన్ని మందులు కొట్టినా ఫలితం ఉండటం లేదని, పూత రాలిపోయి మొక్కలు ఎండిపోతున్నాయని రైతులు వాపోతున్నారు. ఈ పురుగు సోకిన విషయం తెలిసిన నేషనల్ బ్యూరో ఆఫ్ అగ్రికల్చరల్ ఇన్‌సెక్ట్ రిసోర్సెస్ (ఎన్‌బీఏఐఆర్)–బెంగళూరు, సెంట్రల్ ఇంటిగ్రేటెడ్ పెస్ట్ మేనేజ్‌మెంట్ సెంటర్ (సీఐపీఎంసీ)–హైదరాబాద్ శాస్త్రవేత్తలు రంగంలోకి దిగారు. పలు జిల్లాల్లో పంటలను పరిశీలిస్తూ.. రైతులకు సూచనలు ఇస్తున్నారు.

**గత ఏడాది ఆగమాగం చేసి..:** గత ఏడాది రాష్ట్రంలో మిర్చి పంటకు నల్లతామర పురుగు సోకింది. మొదటి పూత సమయంలోనే ప్రతాపం చూపింది. వేల ఎకరాలకు విస్తరించి తీవ్ర నష్టం కలగజేసింది. చాలా మంది రైతులు పెట్టుబడి కూడా చేతికి రాక అప్పుల పాలయ్యారు. మనస్తాపానికి గురై ఒక్క మహబూబాబాద్ జిల్లాలోనే 24మంది మిర్చి రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. అయితే మిర్చికి మంచి ధర ఉండటంతో ఈసారైనా పంట బాగుంటే అప్పులు తీర్చుకోవచ్చన్న ఉద్దేశంతో అదే పంట వేశారు. మొత్తంగా రాష్ట్రంలో 2,41,908 ఎకరాల్లో మిర్చి సాగు చేశారు. ఇందులో చాలా మంది రైతులకు మొదటి పూత దశ వరకు పంట బాగానే ఉండటంతో సంతోషపడ్డారు. కానీ మొదటి కాత పడిన కొద్దిరోజులకే మళ్లీ నల్లతామర పురుగు సోకింది. ఇప్పటివరకు 90వేల ఎకరాలకుపైగా వ్యాపించింది. మరింతగా విస్తరిస్తుండటంతో రైతులు ఏం చేయాలో దిక్కుతోచని స్థితిలో పడిపోయారు. భూమి చదును చేయడం నుంచి విత్తనాల సేకరణ, ఎరువులు, పురుగు మందులదాకా మిర్చి సాగుకోసం ఇప్పటివరకు ఎకరానికి రూ.లక్ష వరకు పెట్టుబడి పెట్టారు.

**సోకిన ఒకట్రెండు రోజుల్లోనే..:** నల్లతామర పురుగు సోకితే ఒకట్రెండు రోజుల్లోనే పంటకు తీవ్ర నష్టం జరుగుతోందని రైతులు చెప్తున్నారు. చేనులో పూలన్నీ రాలిపోతున్నాయని.. చెట్టు మోడుబారడం మొ దలవుతోందని అంటున్నారు. పంటను రక్షించుకునేందుకు రకరకాల మందులు వాడామని.. పది, పదిహేను రోజుల్లో ఎకరానికి రూ.40 వేలకుపైగా విలువచేసే మందులు పిచికారీ చేసినా లాభం లేదని వాపోతున్నారు.

**జిల్లాల్లో శాస్త్రవేత్తల పరిశీలన:** నల్లతామర సోకిన విషయం తెలుసుకున్న ఎన్‌బీఏఐఆర్ శాస్త్రవేత్తలు కె.శ్రీదేవి, రచన, కందన్, సీఐపీఎంసీ శాస్త్రవేత్తలు సునీత, నీలారాణి, రవిశంకర్‌లతోపాటు ఐఐహెచ్‌ఆర్ శాస్త్రవేత్తలు శ్రీధర్, వెంకటరమణ, ఇతర ఉద్యాన శాస్త్రవేత్తలు వారం రోజులుగా రాష్ట్రంలో పర్యటిస్తున్నారు. మిర్చిసాగు అధికంగా ఉన్న ఖమ్మం, మహబూబాబాద్, జోగులాంబ గద్వాల, భద్రాద్రి కొత్తగూడెం, వనపర్తి, భూపాలపల్లి, వరంగల్ జిల్లాలకు వెళ్లి.. గత ఏడాదికి ఇప్పటికి పురుగులో వచ్చిన తేడాను పరిశీలించారు. నల్ల తామర నియంత్రణ కోసం బవేరియా భాసియానా, లెకానీసీలియం లెకానీ, సూడోమోనాస్, బ్యాసిల్లస్, సబ్‌టైలిస్ పొడర్లను ప్రయోగత్మకంగా రైతుల మిర్చి తోటల్లో పిచికారీ చేయించారు.

## కీటకనాశని జీవ శిలీంధ్రాలతో ఫలితం



నల్ల తామర పురుగు నివారణ కోసం ఎన్‌బీఏఐఆర్ శాస్త్రవేత్త కందన్ నేతృత్వంలో తయారుచేసిన కీటకనాశని జీవ శిలీంధ్రాలు మంచి ఫలితం ఇస్తున్నాయి. కర్ణాటకలోని మిర్చి తోటలపై ప్రయోగాత్మకంగా పిచికారీ చేశాం. తెలంగాణలోనూ అదే రకమైన నల్లతామర పురుగు ఆశించినట్టు నిర్ధారించాం. ఇక్కడ కూడా బ్యాలిల్లస్, సూడోమోనాస్, బవేరియా లెకానీ సీలియంలను ప్రయోత్మకంగా పిచికారీ చేయించాం. పంటలు రికవరీ అయ్యే అవకాశం ఉందని భావిస్తున్నాం.– కె.శ్రీదేవి, ఎన్‌బీఏఐఆర్

## రైతులు జాగ్రత్తలు పాటించాలి



తెలంగాణలో మిర్చి అధికంగా సాగుచేసిన ఏడు జిల్లాల్లో పర్యటించాం. పురుగు తీవ్రత గత ఏడాది కన్నా తక్కువగా ఉంది. గత ఏడాది సన్నమిర్చి రకాలకు రాలేదు. కానీ ఇప్పుడు తేజ రకం విత్తనాలకు ఎక్కువగా ఆశిస్తున్నట్టు గుర్తించాం. దీనికి విరుగుడు బ్యాక్టీరియా, శిలీంధ్రాలతో తయారు చేసిన కీటక నాశనులే అని ప్రయోగాల్లో తేలింది. రైతులు విత్తన శుద్ధి, పంట మార్పిడి మొదలైన సస్యరక్షణ చర్యలు కూడా పాటించాలి.

– లీలారాణి, సీఐపీఎంసీ శాస్త్రవేత్త

Date: 10/01/2023, Edition: Telangana (Telangana Main), Page: 5
Source : https://epaper.sakshi.com/

**Sakshi news paper at Mahabubabad dist. Telangana**